10న 'తణుకు'లో రాష్ట్ర మంత్రుల పర్యటన

ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ

ప్రజాశక్తి - తణుకు

తణుకు నియోజకవర్గంలో ఈ నెల పదో తేదీన రాష్ట్ర మంత్రులు పర్యటించనున్నట్లు ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఆర్‌అండ్‌బి శాఖా మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి, కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ పట్టణంలోని 25, 29, 34, 28, 12, 13వ వార్డులతోపాటు ఇరగవరం మండలం కె.ఇల్లింద్రపర్రు, ఏలేటిపాడు, అయినపర్రు, తణుకు మండలం వేల్పూరు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

పెంచిన గ్యాస్ ధర తగ్గించాల్సిందే

భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్లో నిరసన తెలియజేస్తున్న సిపిఎం నేతలు

సిపిఎం ఆధ్వర్యాన వెల్లువెత్తిన నిరసనలు

ప్రజాశక్తి - భీమవరం

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధర వెంటనే ఉపసంహరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.వాసుదేవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రకాశం చౌక్‌లో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ గృహావసరాలకు వినియోగించే సిలిండర్ల ధర రూ.50 పెంచడం దారుణమన్నారు. ఒకపక్క ప్రజలకు పనుల్లేక కొనుగోలు శక్తి పడిపోతున్న దశలో గోరుచుట్టుపై రోకలి పోటులా ప్రజలపై భారాలు వేయడం దారుణమన్నారు. జిల్లా కమిటీ సభ్యులు జక్కంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలపై మోయలేని భారాలు కేంద్రం వేస్తున్నా కూటమి ప్రభుత్వం మాట్లాడకపోవటం సిగ్గుచేటన్నారు. పెంచిన ధరలు ఉపసంహరించకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఎం.వైకుంఠరావు, ఎం. ఆంజనేయులు, చెల్లబోయిన వెంకటేశ్వరావు, డి.త్రిమూర్తులు, కె.కృష్ణ, కె.వెంకటేశ్వరరావు, బి.వరలక్ష్మి, కె.సోమేశ్వరరావు పాల్గొన్నారు.

టౌన్‌షిప్‌లో ధర్నా

గ్యాస్ ధర తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యాన భీమవరం టౌన్‌షిప్‌లో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు కేతా శ్రీనివాస్, మోటిపల్లి మంద, పట్నాల రేణుక, లావుట్ కామాక్షి, అరుణ, కవల నాగలక్ష్మి, మరియమ్మ, రమణ, సుబ్బలక్ష్మి, సుబ్బరత్నం పాల్గొన్నారు.

యలమంచిలి: పెంచిన వంటగ్యాస్ ధరను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని చించినాడలో పెంచిన గ్యాస్ ధరల ధర తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు దేవ సుధాకర్, మాసవరపు సుబ్బారావు, ముమ్మిడివరపు ఆంజనేయులు, చెట్టిమి నాగమణి, ముస్కుడి జయశ్రీ, ఎం.విజయకుమార్, ఎ.పద్మరాజ్, ఎ.జోసఫ్‌రాజు, పి.ఆనందరాజు, పి.శ్రీనివాసు పాల్గొన్నారు.

గణపవరంలో..

ఆచంటలో..

పాలకొల్లు: పెంచిన గ్యాస్ పెట్రోల్ ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన స్థానిక గాంధీ బొమ్మలు సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో చల్లా సోమేశ్వరరావు, వై.అజయ్‌కుమార్, పురుషోత్తం, సానబోయిన దామోదర్, చింతపల్లి నాగరాజు, అసూరి బాబీ, పితాని రామకృష్ణ, చింతా భాస్కరరావు, బండి శ్రీను, మేడే శ్రీను, కసిరెడ్డి వెంకట్రావు, అసూరి మావూరి తదితరులు పాల్గొన్నారు.

తణుకు: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధర తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివి.ప్రతాప్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక బ్యాంక్ కాలనీలో పెంచిన గ్యాస్ ధర తగ్గించాలని ధర్నా నిర్వహించారు. ప్రతాప్ మాట్లాడుతూ ధరలు పెరుగుతున్నట్టుగా ప్రజల ఆదాయాలు పెరగడం లేదన్నారు. కార్యక్రమంలో గుబ్బల గోపి, అందే శ్రీనివాస్, అమిరుద్దీన్, చిట్టిబాబు, కర్రి బాలాజీ, మురళీ, మారియ్య, టి.మల్లేశ్వరావు, సీతారాం, నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గణపవరం: గ్యాస్ ధర పెంపును భరించలేమంటూ సిపిఎం ఆధ్వర్యాన కేశవరంలో మహిళలు కట్టెల పొయ్యిపై వంట చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి పెచ్చెట్టి నరసింహమూర్తి మాట్లాడారు. గ్యాస్ ధర తగ్గించకపోతే కట్టెల పొయ్యే తమకు దిక్కు అని మహిళలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో పి.వెంకటలక్ష్మి, వి.దుర్గ, వి.పార్వతి, పి.లక్ష్మి, పి.ఓంకారమ్మ, కె.సత్యనారాయణ, కె.రామకృష్ణ, కె.సత్తెమ్మ, కె.పెద్దింట్లు, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

అత్తిలి: ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని పాలూరులో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సిపిఎం నేత మల్ల సూర్యారావు మాట్లాడారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, రామారావు, యాకోబ్, మహిళలు పాల్గొన్నారు.

ఆచంట: పెంచిన గ్యాస్ ధర వెంటనే తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి పి.మోహన్‌రావు డిమాండ్ చేశారు. గ్యాస్‌ధర పెంపును నిరసిస్తూ మంగళవారం సాయంత్రం మార్కెట్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో నేతలు ఎస్‌విఎన్.శర్మ, కుసుమే జయరాజు, తలుపూరి బుల్లబ్బాయి, తోటపల్లి సత్యనారాయణ, బండి రంగారావు, ఉన్నమట్ల పద్మారావు, రొక్కాల దేవదానం, శ్రీపాద ప్రజల, శ్రీ పాద ప్రభవ, తలుపూరి దమయంతి, మామకొండ రాణి, మామకొండ ఏసమ్మ, ఆచంట మసేనమ్మ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండ: పెంచిన గ్యాస్ ధర తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యాన స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో మంగళవారం సిపిఎం ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి షేక్ పాదుషా మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, నీలా ఆదినారాయణ, మాదాసు నాగేశ్వరరావు, రాజమహేంద్రవరపు వెంకటేష్, బెల్లంకొండ భద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లులో..

తణుకులో..

యలమంచిలిలో..

బాలలతో భిక్షాటన చేయిస్తే కఠిన చర్యలు

కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

బాలలతో భిక్షాటన చేయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. కలెక్టరేట్ క్యాంపు కార్యాలయంలో ఆమె బాలల సంరక్షణపై మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం బాలల సంక్షేమానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని, ఇటువంటి భిక్షాటన చర్యలు ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రతిఒక్క బాలబాలికలను విధిగా పాఠశాలలో చదివించాలని, ప్రభుత్వం బాలలకు మంచి విద్యను అందించడంతోపాటు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం కూడా అందిస్తుందని తెలిపారు. జిల్లాలో 18 ఏళ్లలోపు బాలలతో భిక్షాటన చేయించినట్లుగా కనిపిస్తే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ టోల్‌ఫ్రీ నెంబర్‌కుగాని, నాన్ ఇనిస్టిట్యూషనల్ కేర్ డిసిపియు ప్రొటెక్షన్ ఆఫీసర్ బి.నెహెమ్యా సెల్ నెంబర్ 9391975617కుగాని సమాచారం అందించాలని తెలిపారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి సుజాతరాణి మాట్లాడుతూ ఇటీవల జిల్లా బాలల సంరక్షణ కార్యాలయం, పోలీసు సిబ్బంది కలిసి ప్రత్యేక రెస్క్యూ డ్రైవ్ ద్వారా 14 మంది భిక్షాటన చేస్తున్న బాలలను గుర్తించి బాలల సంక్షేమ సమితి ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించామన్నారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్ మాట్లాడారు. సమావేశంలో బాలల సంక్షేమ సమితి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సభ్యులు పి.వెంకటేశ్వరరావు, సిహెచ్.రాజేశ్వరరావు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగరాణి

పిజిఆర్‌ఎస్ అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో (పిజిఆర్‌ఎస్) ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. స్థానిక కలెక్టరేట్లో మంగళవారం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో శాఖలవారీగా వచ్చిన అర్జీలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి ఫిర్యాదుల పరిష్కారంపై సమీక్షిస్తున్నా లక్ష్యం మేరకు ఫిర్యాదులు పరిష్కారం కావడం లేదన్నారు. పంచాయతీరాజ్, గృహనిర్మాణం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల్లో ఫిర్యాదులు ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నాయని, సంబంధిత అధికారులు ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయి సిబ్బందితో సమన్వయంతో పని చేసి ఫిర్యాదుల పరిష్కారానికి మరింత శ్రద్ధ వహించాలన్నారు. సమావేశంలో డిఆర్‌ఒ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై.దోసిరెడ్డి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.శివరామప్రసాద్, డిపిఒ కె.అరుణశ్రీ, జిల్లా బిసి సంక్షేమ అధికారి జి.గణపతిరావు, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ యు.మంగపతిరావు, హౌసింగ్ అధికారి జి.పిచ్చయ్య, ఐసిడిఎస్ పీడీ బి.సుజాతరాణి పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జెసి రాహుల్ కుమార్ రెడ్డి

సర్వజన ఆసుపత్రిలో.. సర్వం కష్టాలే..!

- వీల్‌ఛైర్, స్ట్రెచ్చర్ కోసం పాట్లు
- కుటుంబీకులే రోగులను తీసుకెళ్లాల్సిన దుస్థితి
- బర్త్ సర్టిఫికెట్ కావాలంటే ఎండలో మాడాల్సిందే
- రిఫరల్ పేరుతో రోగులకు ముప్పతిప్పలు
- వైద్యుల కొరతపై పట్టించుకోని ప్రభుత్వం

రోగిని నడిపించుకుని తీసుకెళ్తున్న బంధువులు

రోగిని స్ట్రెచ్చర్‌పై ఎక్కిస్తున్న బంధువులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఏలూరు సర్వజన ఆసుపత్రిలో రోగుల కష్టాలు వర్ణనాతీతంగా మారుతున్నాయి. బోధనాసుపత్రిగా మారిన తర్వాత ఆసుపత్రి నిర్వహణను ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసింది. జిల్లా ఆసుపత్రిగా ఉండగా ఎంతోగొప్పగా సేవలందించిన ఆసుపత్రి ఇప్పుడు సమస్యలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏలూరు సర్వజన ఆసుపత్రికి ప్రతిరోజూ వెయ్యి నుంచి 1200 మంది వరకూ రోగులు (ఓపి) వస్తుంటారు. ఇన్‌పేషెంట్స్‌గా దాదాపు 300 వరకూ బెడ్స్ ఉన్నాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నలుమూలల నుంచి ఏలూరు సర్వజన ఆసుపత్రికి రోగులు వైద్యసేవల కోసం వస్తుంటారు. జనం నెత్తీనోరు మొత్తుకుంటున్నా ఆసుపత్రిలో సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. ఆసుపత్రిలో ప్రధాన విభాగమైన క్యాజువాలిటీ (అత్యవసర వైద్యం) వద్ద రోగులు పడుతున్న ఇబ్బందులు రోజురోజుకీ పెరుగుతున్న పరిస్థితి ఉంది. అత్యవసర కేసులన్నీ క్యాజువాలిటీకి వస్తుంటాయి. అక్కడ ప్రాథమిక వైద్యం అందించిన తర్వాత ఆసుపత్రిలో బెడ్ కేటాయించడం, లేదంటే విజయవాడ, గుంటూరు ఆసుపత్రులకు రిఫర్ చేయడం వంటివి జరుగుతుంటాయి. రోడ్డు ప్రమాద కేసుల నుంచి అన్ని అత్యవసర కేసులనూ క్యాజువాలిటీలోనే చూడాలి. జిల్లాలో ఏమూల నుంచి అంబులెన్స్‌లో ఏ రోగిని తీసుకొచ్చినా ముందుకు క్యాజువాలిటీలోనే పరీక్షించాలి. అలాంటి అత్యవసర విభాగం వద్ద రోగులను తరలించే స్ట్రెచ్చర్, వీల్‌ఛైర్ కోసం రోగులు పడుతున్న పాట్లు అత్యంత దారుణమని చెప్పొచ్చు. ఇక్కడ ఒక వీల్‌ఛైర్, రెండు స్ట్రెచ్చర్లు మాత్రమే ఉన్నాయి. క్యాజువాలిటీలో ప్రాథమిక వైద్యం అనంతరం రోగిని వార్డ్‌కు వీల్‌ఛైర్‌పై తరలించాలంటే అక్కడ వీల్‌ఛైర్ ఉండదు. స్ట్రెచ్చర్ల పరిస్థితీ అంతే. నిబంధనల ప్రకారం అక్కడ పని చేసే సిబ్బందినే రోగులను వీల్‌ఛైర్, స్ట్రెచ్చర్లపై తరలించాలి. అయితే సిబ్బంది ఎవరూ అందుబాటులో ఉండకపోవడంతో రోగుల కుటుంబీకులే వీల్‌ఛైర్, స్ట్రెచ్చర్లపై రోగులను తరలించుకోవాల్సిన దుస్థితి ఉంది. అదేమని అడిగితే తమ రోగిని పట్టించుకోరనే భయం అందరినీ వెంటాడుతోంది. క్యాజువాలిటీ వద్ద సమస్య ఇంత తీవ్రంగా ఉన్నా ఆసుపత్రి అధికారులు పట్టించుకోని దుస్థితి నెలకొంది.

అధికారులు ఫ్యాన్ కింద.. జనం ఎండలో..!

ఏలూరు సర్వజన ఆసుపత్రిలో ఎంసిహెచ్ బ్లాక్ (తల్లీ బిడ్డల ఆసుపత్రి) ఉంది. ఇక్కడ ప్రతిరోజూ 150 మందికిపైగా గర్భిణులు అవుట్ పేషెంట్స్‌గా వస్తుంటారు. సరాసరిన రోజుకు 15కుపైగా ప్రసవాలు జరుగుతుంటాయి.

వీల్‌ఛైర్‌లో తీసుకెళ్లేదీ బంధువులే

ఇక్కడ పుట్టిన పిల్లలకు బర్త్ సర్టిఫికెట్ ఆసుపత్రిలోనే తీసుకోవాలి. అందుకోసం ప్రత్యేక గదికేటాయించారు. బర్త్ సర్టిఫికెట్ తీసుకునేందుకు వస్తున్న తల్లిదండ్రులను ఆసుపత్రి సిబ్బంది అత్యంత దారుణంగా చూస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఆసుపత్రి లోపల ఫ్యాన్ కింద సిబ్బంది కూర్చుని సర్టిఫికెట్ కోసం వచ్చినవారిని ఎండలో నిలబెడుతున్నారు. గది బయట కిటికీ వద్దే వీరు నిలబడాలి. అక్కడ నిలబడేందుకు సైతం వీలులేకుండా ఉంది. అక్కడ అడ్డంగా ఇనుప కడ్డీలు ఉంటాయి. గతంలో ప్రత్యేక గది ఏర్పాటు చేసి అక్కడ బర్త్ సర్టిఫికెట్లు ఇచ్చేవారు. ఇన్‌ఫెక్షన్ పేరుతో బర్త్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు నరకం చూపిస్తున్నారంటూ వచ్చిన వారంతా గగ్గోలు పెడుతున్నారు. ఇక్కడ పని చేసే సిబ్బంది సైతం రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని అంతా చెబుతున్నారు. జనాన్ని ఎండలో నిలబెట్టడంపై తీవ్ర విమర్శలు రావడంతో ఏదో నామకహ అన్నట్లు ఒక బరకం వేలాడదీశారు. జనాన్ని ఎండలో నిలబెట్టి, సిబ్బంది చక్కగా ఫ్యాన్ కింద కూర్చుని పని చేయడం ఏమిటో అర్థం కాని పరిస్థితి. దీనిపై ఆసుపత్రి అధికారులు సైతం సరిగా పట్టించుకోని పరిస్థితి ఉంది. బర్త్ సర్టిఫికెట్లు అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదని చెప్పొచ్చు.

రిఫర్ పేరుతో నరకం

జిల్లా ఆసుపత్రిగా ఉన్నప్పుడు ఎలాంటి క్రిటికల్ కేసులనైనా ఆసుపత్రి వైద్యులు ఛాలెంజ్‌గా తీసుకునేవారు. బోధనాసుపత్రిగా మారిన తర్వాత అటువంటి పరిస్థితి లేకుండాపోయింది. చిన్నపాటి కేసులను సైతం విజయవాడ, గుంటూరు రిఫర్ చేసేస్తున్నారు. తమకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇది ఆసుపత్రికి వచ్చే రోగులకు పెనుశాపంగా మారింది. అంతదూరం వెళ్లలేక ప్రయివేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తే జేబు గుల్లవుతోంది. జిల్లా ఉన్నతాధికారులుగాని, ప్రజాప్రతినిధులుగాని పట్టించుకోని పరిస్థితి ఉంది.

వైద్యుల కొరతపై పట్టని ప్రభుత్వం

సర్వజన ఆసుపత్రికి వచ్చేవారంతా సామాన్య ప్రజానీకమే. ఆర్థికంగా ఖర్చు చేసే స్తోమత లేనోళ్లు ఇక్కడకు వస్తుంటారు. నిబంధనల ప్రకారం ఉండాల్సిన వైద్యులు సైతం ఇక్కడ లేకుండా పోయారు. ఎంసిహెచ్ (తల్లీ బిడ్డల) బ్లాక్‌లో 16 మంది గైనకాలజిస్టులు ఉండాల్సి ఉండగా కేవలం ఏడుగురు మాత్రమే ఉన్నారు. విభాగాల వారీగా 97 మంది వైద్యులు ఉండాల్సి ఉండగా కేవలం 32 మంది మాత్రమే ఉన్నారు. దీంతో రోగులకు సరైన వైద్యసేవలు అందని పరిస్థితి నెలకొంది. ఎంపీ, ఎంఎల్‌ఎ, కలెక్టర్‌తో కూడిన ఆసుపత్రి కమిటీ సైతం ఇక్కడ సమస్యలపై సరైన దృష్టి సారించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పెన్నాడ ఆక్వా చెరువుపై కొరడా

- నాగుల చెరువు ఆనుకుని ఉన్న ఆక్వా చెరువులపై చర్యలు తీసుకోవాలని ఎంఎల్‌ఎ ఆదేశాలు
- ఆక్వా చెరువులను పరిశీలించిన మత్స్యశాఖాధికారులు
- 14 రోజుల్లో చెరువులు ఖాళీ చేయాలని రైతులకు నోటీసులు జారీ
- గ్రామస్తులకు తొలగనున్న తాగునీటి సమస్య

ప్రజాశక్తి - పాలకోడేరు

పెన్నాడ అగ్రహారం పంచాయతీ పరిధిలోని నాగులు చెరువుగా పిలిచే తాగునీటి చెరువులోని నీరుకు ఒకప్పుడు మంచి పేరుండేది. చుట్టుపక్క గ్రామాల ప్రజలు కూడా ఈ చెరువు నీటిని తాగునీటి అవసరాలకు తీసుకెళ్లేవారు. అయితే కాలక్రమంలో ఈ చెరువుకు ఆనుకుని ఆక్వా చెరువులు తవ్వడంతో నీరు కలుషితమైంది. గ్రామస్తులు ఆ నీటినే తాగడంతో పలుసార్లు రోగాలు బారిన కూడా పడ్డారు. ప్రస్తుత పంచాయతీ సర్పంచి చిల్లా అనూష, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు ఆక్వా చెరువులను తొలగించాలంటూ అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెల ఏడో తేదీ రాత్రి చిల్లా అనూష, కూటమి నేతలు చేబోలు రామకృష్ణ, కునుకు రామకృష్ణ, వేణు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు డిప్యూటీ స్పీకర్, ఉండి ఎంఎల్‌ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన రఘురామ కృష్ణంరాజు మత్స్య శాఖధికారులకు నాగుల చెరువును ఆనుకుని ఉన్న ఆక్వా చెరువులపై చర్యలు తీసుకుని తాగునీటిని కాలుష్యం బారి నుంచి కాపాడాలని ఆదేశించారు. దీంతో మంగళవారం మత్స్య శాఖ ఎఫ్‌డిఒ లావణ్య ఆక్వా చెరువులను పరిశీలించారు. ఆక్వా రైతులకు నోటీసులు జారీ చేశారు. 14 రోజులో చెరువులను ఖాళీ చేయాలని, లేకపోతే తామే ఖాళీ చేస్తామని హెచ్చరించారు. ఆక్వా చెరువులు తొలగితే పెన్నాడ అగ్రహారం వాసులకు తాగునీటి సమస్య పరిష్కారం కానుంది. గ్రామస్తులకు ఇక నుంచి రక్షిత తాగునీటిని అందిస్తామని సర్పంచి చిల్లా అనూష తెలిపారు.

ఆక్వా చెరువులను పరిశీలిస్తున్న మత్స్య శాఖ అధికారులు

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - నరసాపురం

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు బూడిద జోగేశ్వరరావు, వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ పట్టణ కార్యదర్శి ఒగ్గు సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద చేనేత కార్మిక సంఘం, వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ దాసిరాజుకు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి చేనేత కార్మికునికీ అనుబంధ వృత్తులైన నూలు వాడకం, అడుగులు చేయడం, డైయింగ్, ఆసు తోడడం, అచ్చులు అతకడం, తదితర అనుబంధ వృత్తులు చేస్తున్న వారందరికీ 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేయు మార్గదర్శకాలు వెంటనే విడుదల చేయాలన్నారు. నేతన్న నేస్తం కొనసాగించాలన్నారు. చేనేత కార్మికులకు మూడు సెంట్ల స్థలంలో మగ్గం షెడ్డుతో కూడిన ఇంటిని నిర్మించాలని, చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు వాసా రామలింగం, బాళ్లభవాని ప్రసాద్, పిచ్చుక కొండబాబు, కుందెం బాబాజీ, తూదతిక చంటి, కొమ్మని రాజు, బళ్ల రమేష్ కుమార్, బత్తుల రామకృష్ణ, సందకర్ల ఐలు పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు వినతిపత్రాన్ని అందజేస్తున్న చేనేత కార్మిక సంఘం నాయకులు

సమస్యలు పరిష్కరించాలని ఆశాల నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి - మొగల్తూరు

ఆశా వర్కర్లకు గత ప్రభుత్వ ఇచ్చిన ఒప్పందాల జిఒను వెంటనే అమలు చేయాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొగల్తూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు నిరసన ప్రదర్శన చేశారు. ఆశాలకు పెన్షన్ గ్రాడ్యుటీ అమలు చేయాలన్నారు. అవసరం లేని సర్వేలు చేయించి పని ఒత్తిడి పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని ఒత్తిడి వల్ల మానసికంగా, శారీరకంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ మే 20న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. పి.బేబీ కుమారి, కె.విజయలక్ష్మి, ఎం.సరోజినీ, బి.దేవి, ఎం.మేరీమణి, ఆర్.మార్తా, కె.దుర్గ పాల్గొన్నారు

ఆందోళన చేస్తున్న ఆశాలు

ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి : డిపిఒ

ప్రజాశక్తి - వీరవాసరం

అనారోగ్యాలకు కారణమవుతున్న ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తి స్థాయిలో అరికట్టాలంటే ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించినప్పుడే సాధ్యమని జిల్లా పంచాయతీ అధికారి అరుణశ్రీ అన్నారు. చెత్త నుంచి సంపద ప్రక్రియపై శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం అండలూరు పంచాయతీ పరిధిలో నిర్వహించారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, హరిత రాయబారులు, సర్పంచులు, గ్రామస్తులు పాల్గొన్న శిక్షణా కార్యక్రమంలో చెత్త నుండి సంపద ఎలా తయారు చేయాలో ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా డిపిఒ మాట్లాడుతూ మండలంలో చెత్త నిర్మూలన ఒక సమస్యగా ఉందన్నారు. లక్షలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. పారిశుధ్య నిర్వహణపై ప్రభుత్వం ఐవిఆర్ సిస్టం ద్వారా ప్రజాభిప్రాయం సేకరిస్తున్నారన్నారు. ఈ విధంగా రాష్ట్రంలో నలభై పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణ బాగుందని, అందులో అండలూరు పంచాయతీ కూడా ఉందని తెలిపారు. ఒక్క రోజులో అన్నీ సాధ్యం కాదని, క్రమేపీ మార్పు తీసుకురావాలని అన్నారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం పట్ల పంచాయతీ అధికారులు తీవ్ర చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే చట్టాలను అమలు చేయాలన్నారు. చట్టాలను అతిక్రమించిన వారికి గ్రామ సభల నిర్ణయం మేరకు పెనాల్టీలు నిర్ణయించాలన్నారు. ప్రతి కార్యదర్శి తన ప్రథమ కర్తవ్యంగా అపరిశుభ్ర పరిస్థితుల నిర్మూలన, తాగునీరు సరఫరాపై దృష్టిపెట్టాలన్నారు. నిర్లక్ష్యంగా ఉంటున్న కొంత మంది గ్రేడ్-5 కార్యదర్శుల పట్ల కఠినంగా వ్యవహరిస్తానన్నారు. తీసుకున్న జీతానికి పని చేయాలని, లేకపోతే ఉద్యోగం నుండి వెళ్లిపోవచ్చని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచులు నల్లమెల్లి వేణుక, పాతగొలుసు భోగేశ్వరరావు, ఎంపిటిసి ఇందిర, కార్యదర్శులు మాణ్యిం, లక్ష్మీ, కళ్యాణి, గ్రామస్తులు మరిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సంపద చెత్త నుండి సంపద ప్రక్రియపై శిక్షణ పరిశీలిస్తున్న డిపిఒ

గర్భిణుల పేర్లు నమోదు చేయాలి

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం ప్రాథమిక ఆసుపత్రి పరిధిలోని గర్భిణులు తమ పేర్లను ఆసుపత్రిలో నమోదు చేసుకోవాలని పిహెచ్‌సి డాక్టర్ పి.శిరణ్య అన్నారు. మంగళవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి జరిగిన నెలవారీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్థానిక ఎఎన్ఎంలు మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు గర్భిణులను గుర్తించి వారికి రక్త హీనత లేకుండా ఐరన్ మాత్రలు అందజేయాలన్నారు. ప్రతి వద్దా (మెగ్నిస్) కిట్లను పది ఉండాలని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు పెంచడానికి కృషి చేయాలన్నారు. సచివాలయం పరిధిలో ఉన్న వాటర్ ట్యాంకులను 15 రోజులకోసారి శుభ్రం చేయాలన్నారు. ఈ సమావేశంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ తులసి, ఎఎన్ఎంలు హెచ్‌వి.సత్యవతి, సిహెచ్ పద్మజ పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఈ నెల 20, 21వ తేదీ ఆదివారం సాయంత్రం 3 గంటలకు ఎన్‌టిఆర్ కొండపల్లి బి కాలనీలో రజక వృత్తిదారుల సంఘం ఏడో రాష్ట్ర మహాసభ జరగనుందని, ఈ మహాసభను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి మడకా రాజు తెలిపారు. మంగళవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో రజక వృత్తిదారుల సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల మంది రజకులు నివసిస్తున్నారన్నారు. ఇప్పటి వరకూ పాలించిన ప్రభుత్వ విధానాలు రజకుల అభివృద్ధికి ఏమాత్రమూ దోహదపడలేదన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షులు యు నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన హామీల అమలు కోసం రజకులందరూ ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఏడో రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొమ్మదిలి వాసు, టేకు శ్రీను, బి.నాగరాజు, కంతేటి భవాని పాల్గొన్నారు.

ఆదర్శనీయులు ధరమ్ స్వరూప్ నకారా

ప్రజాశక్తి - పెనుమంట్ర

నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లందరూ సకాలంలో పెన్షన్ పొందుతూ ప్రశాంత జీవనం గడపడం వెనుక ధరమ్ స్వరూప్ నకారా (డిఎస్ నకారా) చేసిన కృషి, ఆయన పోరాటం చిరస్మరణీయమని పెన్షనర్ల సంఘం మండల ప్రతినిధులు తామాడ సత్యనారాయణ, పివిఎస్.ప్రసాదరావు అన్నారు. మంగళవారం మార్టేరులో ఆయన జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. సంగీత, సాహిత్య, చిత్రకళ సంస్థల్లో కౌన్సిల్ సభ్యులుగా వ్యవహరించారని తెలిపారు. భవిష్యత్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి పెన్షన్ దారులకు ఎలాంటి నష్టం రాకుండా ఆయన చేసిన పోరాటాలే మార్గదర్శకమని పలువురు పెన్షనర్లు పేర్కొన్నారు.

నరసాపురం : నరసాపురం పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో పెన్షనర్ల ఆరాధ్యులు ధరమ్ స్వరూప్ నకారా జయంతిని సంఘం అధ్యక్షులు ఎం.మార్కండేయ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా నకారా చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం మార్కండేయులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ సాధించేందుకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆర్‌ఆర్‌కె.రాజు, బి.ఆనందరాజు, సిహెచ్ వీర్ కె.రాజు, దీక్షితులు మాట్లాడారు. అనంతరం ట్రెజరీలో అధికారులను కలిసి నూతన కమిటీ పరిచయ కార్యక్రమం జరిగింది.

అభినందిస్తున్న ఆదిత్య యాజమాన్యం

ఆదిత్యలో క్యాంపస్ డ్రైవ్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రముఖ నైస్ (నోబెల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కమ్యూనికేటివ్ ఇంగ్లీషు ఛారిటబుల్ ట్రస్ట్) ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ పి.లక్ష్మి సరోజ తెలిపారు. ఈ కంపెనీలో ఉద్యోగం సాధించిన విద్యార్థులు ఇంగ్లీషులో వివిధ స్కూళ్లకు ట్రెయినర్ అయ్యే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఎంపికైన విద్యార్థుల సామర్థ్యం బట్టి సంవత్సరానికి రూ.2 లక్షల నుంచి రూ.3.5 లక్షల వరకూ ప్యాకేజీ ఉంటుందని తెలిపారు. 103 మంది విద్యార్థులతో పాటు పశ్చిమగోదావరి జిల్లాలోని అన్ని ఆదిత్య డిగ్రీ కళాశాలల నుంచి గుడివాడ ఆదిత్య డిగ్రీ కాలేజ్ నుండి విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఇప్పటికే ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థులు 11,500కు పైగా ఉద్యోగాలు సాధించారని కళాశాల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ ఎన్.సుగుణ రెడ్డి తెలిపారు. ఉద్యోగాలు సాధించిన 100 మంది విద్యార్థులను వారు అభినందించారు..

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచి

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి బేతపూడి వెంకట సుబ్బలక్ష్మి తెలిపారు. కృష్ణయ్యపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఆర్ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో రైతులు ఏ రైస్‌మిల్లుకు అయినా ధాన్యం తోలుకునే వెసులుబాటు కల్పించామన్నారు. గోనె సంచుల నుంచి ట్రక్ షీట్ల వరకూ ఏ సమస్య వచ్చినా తమకు రైతులు స్వయంగా ఫోన్ చేయొచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి బేదపూడి వెంకటేశ్వరరావు, సొసైటీ కార్యదర్శి సత్యనారాయణ, విఆర్ఒ రాంబాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

విఆర్ఎల వేతనాలు పెంచాలని వినతి

ప్రజాశక్తి - పాలకోడేరు

గ్రామ రెవెన్యూ సహాయకులకు వేతనాలు పెంచాలని విఆర్ఎల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.ఆంజనేయులు అన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎన్‌బి.విజయలక్ష్మికి మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడారు. పెరిగిన ధరలతో పోలిస్తే విఆర్ఎల జీతం చాలా తక్కువ అని, తక్షణం జీతాలు పెంచాలని అన్నారు. బడ్జెట్ లేదనే పేరుతో వేతనాలు వేయకపోతే విఆర్ఎల కుటుంబాలు ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. రీసర్వే, శిస్తు వసూలు, గ్రామస్థాయిలో అధికారులకు సహకారం ఇతర అనేక విధులను వారు నిర్వర్తిస్తున్నారన్నారు. వినతిపత్రం అందించిన వారిలో సంఘం మండల అధ్యక్షులు నాని, పెద్దిరాజు, రవి ఉన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

నన్ను అన్యాయంగా తొలగించారు

ఆచంట హైస్కూల్ నైట్ వాచ్‌మెన్, వికలాంగుడు ముత్యాలరావు ఆవేదన

ప్రజాశక్తి - ఆచంట

ఆచంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు సంవత్సరాలుగా నైట్ వాచ్‌మెన్‌గా ఉద్యోగం చేస్తున్న తనను అన్యాయంగా తొలగించారని మాదిగ సామాజిక తరగతికి వికలాంగుడు చదలవాడ ముత్యాలరావు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 90 శాతం వికలాంగుడనని చూడకుండా మానవత్వం లేకుండా కావాలని అధికార పార్టీకి చెందిన అగ్రవర్ణ కులానికి చెందిన వ్యక్తిని నియమించడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తాను ఆర్థిక ఇబ్బందులు పడుతున్నానని తెలిపారు. పాఠశాలలో ఎస్ఎంసి కమిటీ సభ్యులు కూడా తనపై కక్ష కట్టి తాను నైట్ డ్యూటీ చేయటం లేదని అబద్ధాలతో ఎటువంటి ఆధారాలు చూపించకుండా తొలగించి వారికి సంబంధించిన వ్యక్తిని నియమించారని విమర్శించాడు. ఈ విషయంలో స్కూల్ హెచ్ఎం, ఎంఇఒతో కలిసి మానవత్వం లేకుండా తనను తీసివేశారని వాపోయారు. తాను విధుల్లో చేరినప్పటి నుంచి స్కూల్లో ఎటువంటి తప్పుడు పనులు చేయలేదని, కావాలనే ఆల్కహాల్ తీసుకున్నానని అబద్ధాలు చెప్పడం దారుణమని వాపోయాడు. తాను ఇదే హైస్కూల్లో చదువుకున్నానని, తల్లి లాంటి స్కూల్లో ఆల్కహాల్ సేవించనాని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముత్యాలరావుకు మద్దతుగా వైసిపి నేతలు సుంకర సీతారామ్, కోట వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి సత్యనారాయణ, కుక్కల కిరణ్ కుమార్, చదలవాడ విజయ్ కుమార్ అండగా నిలిచారు.



ఆవేదన చెందుతున్న ముత్యాలరావు

మే10న జాతీయ లోక్ అదాలత్

11వ అదనపు జిల్లా కోర్టు జడ్జి షేక్ సికిందర్ భాష

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం కోర్టు ఆవరణలో మే 10వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు 11వ అదనపు జిల్లా కోర్టు జడ్జి షేక్ సికిందర్ భాష తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ లోక్ అదాలత్ ద్వారా రాజీ పడదగ్గ క్రిమినల్, సివిల్, వాహన ప్రమాద బీమా, ప్రీ లిటిగేషన్, మెయింటినెన్స్ తదితర కేసులు కక్షిదారులు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ధనం, సమయం వృథా కాకుండా కేసులు రాజీ చేసుకుని, కేసుల నుంచి విముక్తి పొందాలని తెలిపారు. కక్షిదారుల మధ్య రాజీ కుదర్చడానికి పోలీసు అధికారులు న్యాయవాదులు తమ వంతు తోడ్పాటు అందించాలని కోరారు.

తణుకు : మే 10వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఛైర్మన్, నాలుగో అదనపు జిల్లా జడ్జి డి.సత్యవతి తెలిపారు. ఈ మేరకు ఆమె మంగళవారం ప్రకటనలో తెలిపారు. కోర్టులు పనిచేసే ప్రతీ చోటా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తారని, దానిలో రాజీపడు క్రిమినల్ కేసులు, చెక్కుబౌన్స్ కేసులు, బ్యాంక్ బకాయి కేసులు, ప్రామిశరీ నోటు బకాయి కేసులు, మనోవర్తి కేసులు, డమెస్టిక్ వయోలెన్స్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు రాజీ చేసుకోవచ్చని తెలిపారు.

మల్లవరంలో చలివేంద్రం

ప్రజాశక్తి - నరసాపురం

మల్లవరం గ్రామంలో అంబేద్కర్ నూతన కమిటీ ఆధ్వర్యంలో గ్రామ కూడలిలో మంగళవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి సీజన్ అంతా ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

పవర్ స్టేషన్ సందర్శించిన విద్యార్థులు

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం డిగ్రీ కాలేజీ విద్యార్థులు మంగళవారం నిడదవోలు దగ్గర ఉన్న శెట్టిపేట మినీ హైడల్ పవర్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ప్రత్యక్షంగా పరికరాలను పరిశీలించి అనుభవాత్మకంగా నేర్చుకోవాలన్నారు. పవర్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజినీర్ షరీఫ్, జూనియర్ ఇంజినీర్ కృష్ణంరాజు విద్యార్థులకు విద్యుత్ ఉత్పత్తి విధానం నియంత్రణ విద్యుత్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు కె.గిరిబాబు, ఎ.పార్వతి పాల్గొన్నారు.

పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా వరప్రసాద్

ప్రజాశక్తి - నరసాపురం

పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా కనకం వరప్రసాద్‌ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాలకొల్లు పట్టణంలోని లయన్స్ క్లబ్ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర అధ్యక్షులు శివరామకృష్ణ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షునిగా నరసాపురానికి చెందిన కనప వరప్రసాద్, కార్యదర్శిగా ఎన్‌కెవిఎస్ఎస్ నారాయణ (పెనుగొండ), కోశాధికారిగా లక్కోజు సుబ్బారాయుడు (యలమంచిలి)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాక్షన్ కమిటీ ఛైర్మన్ సుంకర కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వీరం రమేష్, రాష్ట్ర కోశాధికారి ఎంపి కుమార్ స్వామి, రాష్ట్ర ముఖ్య సలహాదారులు వివిఎస్.గంగాధర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.వీరేశలింగ, చల్లా నాగరాజు, గుబ్బల పుల్లారావు, బివి.సత్యనారాయణ, జెవి.సత్యనారాయణ పాల్గొన్నారు

అనంతలక్ష్మి సేవలు అభినందనీయం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గీతాబాయి

భీమవరం : జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా ఉప విస్తరణ, మీడియా అధికారిణిగా 38 ఏళ్ల పెనుమర్తి అనంతలక్ష్మి అందించిన సేవలు అభినందనీయమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గీతా బాయి కొనియాడారు. కలెక్టరేట్లో అనంతలక్ష్మి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతాబాయి మాట్లాడుతూ 38 ఏళ్ల విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ఏ రిమార్కూ లేకుండా ఉద్యోగ విరమణ చేయడం గొప్ప విషయమన్నారు. సహ ఉద్యోగులందరూ అనంతలక్ష్మిని విధి నిర్వహణలో ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అమలాపురం అడిషనల్ ఎస్‌పి ఎ.ప్రసాద్, జిల్లా ఉప వైద్య శాఖ అధికారి భాను నాయక్, నోడల్ ఆఫీసర్ భావన అనంతలక్ష్మి సేవలను కొనియాడి అభినందించారు. అనంతరం అనంతలక్ష్మి దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ పి.శ్రీనివాస్, డిఎన్ఎంఒ క్రాంతి, మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంగ్లీషులో మాట్లాడడం ప్రధానం

డిప్యూటీ స్పీకర్ కె.రఘు రామకృష్ణంరాజు

ఆకివీడు : విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం అవునా కాదా అన్నది సమస్య కాదని మాట్లాడడం ప్రధానమని ఇంగ్లీషులో మాట్లాడడం విద్యార్థులకు నేర్పించాలని డిప్యూటీ స్పీకర్ కె.రఘు రామకృష్ణంరాజు అన్నారు. మండలంలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారు. చినకాపవరం జిల్లా పరిషత్ హైస్కూల్లో నూతనంగా నిర్మించిన తరగతి గదులు, దాతల సహకారంతో నిర్మించిన క్రీడా ప్రాంగణం, కెమిస్ట్రీ లేబరేటరీ, కోళ్లపర్రులో సీసీ రోడ్లు, తాగునీటి మైక్రో ఫిల్టర్, కలింగగూడెం, సిద్ధాపురంలో సీసీ రోడ్లు, డ్రెయిన్లను ప్రారంభించారు. చివరగా దుంపగడపలోని సీసీ రోడ్లు, మైక్రో వాటర్ ఫిల్టర్, సచివాలయ భవనం, వరదరాజ స్వామి దేవస్థానం కళ్యాణ మండపాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చినకాపవరం హైస్కూల్‌లో గ్రామ సర్పంచి నాటిరెడ్డి ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని హై స్కూళ్లలో విద్యార్థులకు ప్రత్యేకంగా స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సులు ప్రారంభిద్దామన్నారు. ఈ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి నారాయణ, టిడిపి మండల అధ్యక్షులు మోటిపల్లి ప్రసాద్, ఎంపిపి పాల్గొన్నారు.

అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం

పాలకొల్లు : ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు వేడుకలు పాలకొల్లులో ఘనంగా నిర్వహించారు. అల్లు అర్జున్ యువత కుర్మా శ్రీను, కుర్మా వాసు ఆధ్వర్యంలో రాజీవ్ నగర్‌లోని రామానుజుల రచేల్ శాస్త్రి చిల్డ్రన్స్ హోమ్ ట్రస్ట్ ఆశ్రమంలో 40 మంది చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి వారందరికీ పండ్లు, బిస్కెట్స్, భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. అనంతరం పెనుమదం బైపాస్ రోడ్‌లో ఉన్న ఆపద్బంధు బ్లడ్ బ్యాంక్‌లో అభిమానులు 12 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర చిరంజీవి యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తులా రామలింగేశ్వర రావు జనసేన పట్టణ అధ్యక్షుడు శిడగం సురేంద్ర హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సాయిరాం, మురళి, సాయి, అభిరామ్, వంశీ, సతీష్, సురేంద్ర, వాసు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వెంటనే వేతనాలు చెల్లించాలి

భీమవరం టౌన్ : కూలీలతో మాట్లాడుతున్న సత్యనారాయణ

ప్రజాశక్తి - తణుకు రూరల్

ఉపాధి కూలీలకు చేసిన పనికి వేతనాలు చెల్లించని ప్రభుత్వంపై దండయాత్రకు సిద్ధం కావాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ల చిన వీరభద్రరావు అన్నారు. ఉపాధి హామీ కూలీల పరామర్శలో భాగంగా మండలంలోని కోనాల గ్రామంలో పని చేస్తున్న ఉపాధి కూలీలను కలిసి వారితో మాట్లాడారు. అనంతరం వీరభద్రరావు మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు మూడు నెలలుగా అటు వ్యవసాయ పనుల్లేక ఇటు చేసిన పనులకు కూలి డబ్బులు రాక కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖా మంత్రి పవన్ కళ్యాణ్ కలుగజేసుకుని ఉపాధి కూలీలకు వెంటనే బకాయిలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ వినియోగం పెరగడం వల్ల కూలీలకు పని దినాలు భారీగా తగ్గాయని, ప్రతి కుటుంబానికీ 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.600 ఇవ్వాలని, పని చేసే చోట మౌలిక వసతులు కల్పించడంతోపాటు కూలీలకు పనిముట్లు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆకుమర్తి సుశీల, బొందల వెంకటలక్ష్మి, సత్యవతి, వెంకట్రావు, మరియమ్మ పాల్గొన్నారు.

భీమవరం టౌన్ : ఉపాధి పనిచేసి రెండు నెలలైనా వేతనాలు చెల్లించకపోతే వారి కుటుంబాలు ఎలా బతకాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, సిఐటియు భీమవరం మండల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తుందుర్రు గ్రామంలో మంగళవారం ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా సత్యనారాయణ, శ్రీనివాస్ మాట్లాడుతూ పనిచేసిన 15 రోజుల్లో వేతనాలివ్వాలని చట్టం చెబుతున్నా గ్రామాల్లో ఎక్కడా అమలు జరగడం లేదన్నారు. వేతనాలు లేటుగా ఇస్తే వడ్డీతో సహా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకపక్క వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న పేదలపై కేంద్రంలో మోడీ గ్యాస్ బండకు 50 రూపాయలు పెంచి భారం వేశారని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనం రూ.600 ఇవ్వాలని, పని దినాలు 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు.

తణుకు రూరల్‌లో..

వైభవంగా మార్టేరు వెంకన్న తీర్థం

ప్రజాశక్తి - పెనుమంట్ర

మార్టేరులోని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి తీర్థం మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. సోమవారం రాత్రి స్వామి వారి 67వ వార్షిక కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. మంగళవారం తెల్లవారుజాము నుంచి యాత్రికులు పెద్ద ఎత్తున దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం ఛైర్మన్ వెలగల చిన్నబాబు మాట్లాడారు. మంగళవారం మధ్యాహ్నం స్వామివారి రథోత్సవాన్ని శ్రీధర్ స్వామీజీ ప్రారంభించారు. అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు.

పేరంటాలమ్మ సన్నిధిలో అఖండ అన్న సమారాధన

సౌకర్యాల కల్పనలో ఆలయ కమిటీ విఫలం - ట్రాఫిక్‌తో విద్యార్థులు, యాత్రికుల అవస్థలు

ప్రజాశక్తి - ఉండి

మండలంలోని వెలివర్రు గ్రామ దేవత వీర పేరంటాలమ్మ అమ్మవారి ఆలయంలో 72వ వార్షిక మహోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం అఖండ అన్న సమారాధన నిర్వహించారు. ఈ అన్న సమారాధనలో యాత్రికులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో ఆలయ కమిటీ పూర్తిగా విఫలమైందని పలువురు విమర్శించారు. సరైన పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయకపోవడంతో యాత్రికులు వెనుతిరిగారు. 100 గొర్రె పోతులతో భోజనం ఏర్పాటు చేస్తున్నామని ప్రచారం మాత్రం ఘనంగా నిర్వహించినప్పటికీ వచ్చిన వారికి సౌకర్యాలు, భోజనాలు ఏర్పాటు చేయడంలో ఆలయ కమిటీ పూర్తిగా విఫలమైందని పలువురు అసహనం వ్యక్తం చేశారు. వెలివర్రు మార్గం గుండా నిత్యం పదుల సంఖ్యలో స్కూల్ బస్సులు వెళ్తుంటాయి. భోజనాలకు వచ్చిన వారి వాహనాలు రోడ్లపై నిలిపివేయడంతో వెలివర్రు మార్గం మొత్తం మూసివేయడంతో స్కూల్ బస్సులకు దారి లేక ఇళ్లకు చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది. స్కూల్ బస్సులు వాహనాల రద్దీతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. దీనిపై ఆలయ కార్య నిర్వహణాధికారి సాగిరాజు రంగరాజును వివరణ కోరడానికి వెళ్లగా అన్న సమారాధన జరిగే సమయంలో కూడా ఆయన అందుబాటులో లేకపోవడం విశేషం.

పెద్ద కొడుకులా పనిచేస్తా

ఎంఎల్ఏ బొలిశెట్టి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

రైతులకు ఏ కష్టం వచ్చినా పెద్దకొడుకులా పనిచేస్తానని ఎంఎల్ఏ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం పెంటపాడు మండలం దర్శిపర్రు రైతు సేవా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గత ప్రభుత్వంలో ధాన్యం విక్రయించిన తర్వాత కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన పరిస్థితి ఉండేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత రెండు సీజన్లుగా ముందుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ధాన్యం విక్రయించిన 48 గంటల లోపు రైతుల ఖాతాకు సొమ్ములు జమ అవుతున్నాయన్నారు. రైతులకు ఏమైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు. గ్రామంలోని మిగిలిన 100 మంది రైతులు సహకరిస్తే ధాన్యం మొత్తం ఆన్‌లైన్ చేస్తామన్నారు. ఇప్పటికే కలెక్టర్‌తో మాట్లాడడం జరిగిందని, వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారని తెలిపారు. కార్యక్రమంలో పెంటపాడు మండల వ్యవసాయ అధికారి పార్థసారధి, గ్రామ సర్పంచి కోలా శేషవేణి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అద్దేపల్లి కళాశాలలో జాతీయ స్థాయి శిక్షణ శిబిరం

ప్రజాశక్తి - పాలకొల్లు

స్థానిక ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో మంగళవారం రసాయన శాస్త్రం, ఐక్యూఎసి ఆధ్వర్యంలో మేధో సంపత్తి హక్కులపై అంతర్జాతీయ స్థాయి శిక్షణా శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ తిరువీధుల రాజరాజేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ శిబిరానికి రిసోర్స్ పర్సన్‌గా టి.పవన్ కుమార్, ప్రిన్సిపల్ సైంటిస్ట్, కెమిస్ట్రీ అండ్ ఐపిఆర్, సిఎస్ఐ ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్ టెక్నాలజీ, భువనేశ్వర్ విచ్చేసి మేధో సంపత్తి హక్కులతో పరిశోధనలు చేసే వారికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. మరో రిసోర్స్ పర్సన్ జి.సాయి వైభవ్ మాట్లాడుతూ ఆవిష్కరణలకు పరిరక్షణ, హక్కులు కలిగి ఉండాలంటే తప్పకుండా మేధో సంపత్తి హక్కులు ఉండాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ టి.కృష్ణ, ఐక్యూఎసి కోఆర్డినేటర్ కె.భద్రాచలం, సిపిడిసి సెక్రటరీ బివి.రాఘవయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

గోదావరిలో దూకి యువకుడు మృతి

ప్రజాశక్తి - యలమంచిలి

మండలంలోని చించినాడ గోదావరిలో దూకి యువకుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకొంది, వివరాలు ఇలా ఉన్నాయి. మొగల్తూరుకు చెందిన లక్కు శేఖర్ (21) కుటుంబ కలహాల నేపథ్యంలో ఆదివారం ఇంటి నుంచి బయటకు వెళ్లి కనిపించక పోవడంతో శేఖర్ తండ్రి వీరాంజనేయులు ఆదివారం రాత్రి యలమంచిలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం గోదావరిలో జాలర్ల సహాయంతో పడవలతో గాలించగా బాడవ సమీపంలో శేఖర్ మృతదేహాన్ని కనుకొన్నారు. అనంతరం శేఖర్ మృత దేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన అనంతరం వారి బంధువులకు అప్పగించినట్లు యలమంచిలి ఎస్ఐ గుర్రయ్య తెలిపారు.

ప్రకటన

మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

I.P.No. 9/2025

Between:

ఓలేటి బాలనాగమునేంద్రరావు ...పిటిషనర్

Vs

వాలూల శ్రీనివాస్ వగైరా ...రెస్పాండెంట్లు

To:

1) వాలూల శ్రీనివాస్ S/o ముత్యాలరావు
2) వాలూల పవన్‌రెడ్డి S/o శ్రీనివాస్
3) వాలూల జగదీష్ S/o శ్రీనివాస్
పెదపల్లవపాలెం, మొగల్తూరు, మొగల్తూరు మండలం
4) The officel reciver West Godhavari Dt, Eluru.

పై నెంబరు I.P పిటిషన్, పిటిషనర్, 1 to 3 రెస్పాండెంట్ల పైన దాఖలు చేసి 1వ రెస్పాండెంటును Insolvent గా తీర్మాణం చేసి 1వ రెస్పాండెంట్ 2 to 3 రెస్పాండెంట్ల పేరా వ్రాయించి ఇచ్చిన **ది. 11-12-2024 వ తేదీన** గల సెటిల్మెంటు దస్తావేజులు తాలూకు ఆస్తి 4వ రెస్పాండెంట్‌కి Vest చేయించగలందులకు కోరుచూ పై నెంబర్ పిటిషన్‌ను దాఖలు చేసినందున యావన్మందికి సదరు విషయమును తెలియచేయడమైనది. సదరు I.P **ది. 25-04-2025వ తేదీకి** వాయిదా వేసియున్నారు. కాబట్టి ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న యెడల వాయిదా రోజున అనగా **ది. 25-04-2025వ తేది ఉదయం గం॥ 10-30 ని॥లకు** కోర్టులో తెలియ పరుచుకోవలెను.

// By orders of Court //

శ్రీ గునిశెట్టి శ్రీనివాసరావు,
అడ్వకేట్, నర్సాపురం,
ప॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్
సెల్: 95531 26234

నర్సాపురం
ది.07-04-25,

పబ్లిక్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ)
రి.నెం. ABC-CS/006/2015

H.O. : ABCCS Endowments Commissionerate Complex, Gollapudi, Vijayawada-521 225. Phone: 0866-6650307
B.O. : ABCCS , D.No.23B-5-96/1, R.R.Peta, ELURU-534 002, Ph: 08812-249787

ఈ ప్రకటనలోని వారి తాలూకు దిగువ ఉదహరించిన స్థిరాస్తిని సొసైటీ నందు తనఖా పెట్టి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖాపై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజుల లోపుగా లిఖితపూర్వకముగా అభ్యంతరములను రిజిస్టరు పోస్టు విత్ ఎక్‌నాలెడ్జ్‌మెంటు ద్వారా మా సొసైటీకి తెలియపర్చవలసినదిగా కోరుతున్నాము.

Sl.No.	Applicant Name & Present Residence Address	Description of the Property
1	Smt. KASTURI SURYA KUMARI, W/o (LATE) KASTURI S R JAGADEESH GL.No. 58415 H.No. 75-6-22, FLAT No.F-5, HIMA BINDU APARTS, NEAR APEX HOSPITAL, PRAKASH NAGAR, RAJAHMUNDRY - 533101 Cell : 9010168558 /7396218366 7075945983	THE PROPERTY WHICH IS AN EXTENT OF 750.2 Sq.YDS OF HOUSE SITE ALONG WITH RCC ROOFED GROUND FLOOR RESIDENTIAL BUILDING THEREIN, IN R.S.NO. 2/3, OLD DOOR NO. 1-1, NEW DOOR NO. 1-3 ASST NO. 3, AJJAMURU VILLAGE AND PANCHAYAT, AKIVIDU (M), WEST GODAVARI DISTRICT., **Value Rs. 66,35,000/-**

Eluru
Dt.22-02-2025

NORI LAKSHMI NARASIMHAM
Branch Manager
Cell: 9281029465, 6300634609